www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
06

nipuna
Every Wednesday Free Suppliment
4 అక్టోబర్ 2023
పేజీలు 8

## పీటీఐ చైర్మన్‌గా శాంత్‌కుమార్

ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా (పీటీఐ) నూతన చైర్మన్‌గా సీనియర్ జర్నలిస్ట్ కేఎన్ శాంత్‌కుమార్ ఎన్నికయ్యారు. ఢిల్లీలోని పీటీఐ కార్యాలయంలో జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. శాంత్‌కుమార్ గతంలోనూ (2013-2014)లో పీటీఐ చైర్మన్‌గా పనిచేశారు. పీటీఐ వైస్ చైర్మన్‌గా హిందుస్థాన్ టైమ్స్ సీఈవో ప్రవీణ్ సోమేశ్వర్ ఎన్నికయ్యారు. వీరిద్దరు ఈ పదవుల్లో ఏడాదిపాటు కొనసాగుతారు.

# సూర్యుడు ఉదయించే దేశాలు.. శృంగాకారపు అడవులు

## యూరప్ ఖండం

**సరిహద్దులు:**

- ఉత్తరం-ఆర్కిటిక్ మహాసముద్రం
- దక్షిణం-మధ్యధరా సముద్రం
- పడమర-అట్లాంటిక్ మహాసముద్రం
- తూర్పు-ఆసియా

**సముద్రాలు-తీర దేశాలు :**

1. ఆర్కిటిక్ మహాసముద్రం-నార్వే, రష్యా
2. బాల్టిక్ సముద్రం-నార్వే, స్వీడన్, ఫిన్లాండ్, రష్యా, ఎస్తోనియా, లాట్వియా, లిథువేనియా, పోలాండ్, జర్మనీ, డెన్మార్క్
3. ఉత్తర సముద్రం- డెన్మార్క్, జర్మనీ, నెదర్లాండ్స్, బెల్జియం, ఫ్రాన్స్, ఇంగ్లండ్
4. అట్లాంటిక్ మహాసముద్రం – ఇంగ్లండ్, ఐర్లాండ్, ఫ్రాన్స్, స్పెయిన్, పోర్చ్‌గల్
5. మధ్యధరా సముద్రం- స్పెయిన్, ఫ్రాన్స్, ఇటలీ, యుగోస్లేవియా
6. ఇంగ్లిష్ చానల్- ఇంగ్లండ్, ఫ్రాన్స్‌లను విడదీస్తూ, ఉత్తర సముద్రాన్ని అట్లాంటిక్ మహాసముద్రాన్ని కలుపుతుంది.
7. నార్వేజియన్ సముద్రం- నార్వేతీరం వెంబడి గల అట్లాంటిక్ సముద్రం
8. బేరెంట్స్ సముద్రం- స్కాండినేవియన్ ద్వీప కల్పానికి ఉత్తరం వైపున గల సముద్రం
9. వైట్ సముద్రం- కోల ద్వీపకల్పానికి దక్షిణం వైపున గల సముద్రం. రష్యాలోని పశ్చిమ భాగాన కలదు .
10. అయోనియన్ సముద్రం – ఇటలీ, గ్రీకు మధ్యగల సముద్రం
11. అడ్రియాటిక్ సముద్రం- ఇటలీ, యుగోస్లేవియా మధ్యగల సముద్రం
12. అజోవ్‌కు సముద్రం- ఉక్రెయిన్, రష్యా మధ్యగల సముద్రం. నల్ల సముద్రం ఉత్తరభాగంలో ఉంది. ఈ అజోవ్‌కు, నల్ల సముద్రానికి మధ్యలో క్రిమియా ద్వీపకల్పం ఉంది.




### యిరోపాను (3 )భౌతిక స్వరూపాలు

1. **ఉత్తరాన గల ఉన్నత పర్వతాలు, బాల్టిక్ షీల్డ్ :** నార్వే, స్వీడన్ దేశాలు స్కాండినేవియన్ ద్వీపకల్పంలో ఉన్నాయి. ఇక్కడ గల పురాతన ముడత పర్వతాలను స్కాండినేవియన్ పర్వతాలు అంటారు.
   - ఇవి కాలెడొనియన్ యుగానికి చెందినవి. వీటి పాదాల వద్ద హిమనీ నదాల క్రమ క్షయాలు, స్వరూపాలు అయిన ఫియార్డ్స్ ఏర్పడ్డాయి.
   - ఈ పర్వతాల దక్షిణ వాలులలో బాల్టిక్ సముద్రం చుట్టూ గల ప్రాంతాన్ని 'బాల్టిక్ షీల్డ్' అంటారు. షీల్డ్ అంటే పురాతనమైన పీఠభూమి భాగం అని అర్థం.
2. **మధ్య పల్లపు ప్రాంతాలు:** వీటిని ఉత్తర ఐరోపా మైదానాలు అని, రష్యా ప్లాట్‌ఫారం అని పిలుస్తారు.
   - ఇవి పశ్చిమాన తక్కువ వెడల్పుగా ఉండి, తూర్పునకు వెళ్లే కొలది అధిక వెడల్పును కలిగి ఉంటాయి. యూరల్ పర్వతాల పశ్చిమం నుంచి ఆల్ప్స్ పర్వతాల ఉత్తర అంచు వరకు విస్తరించిన విశాల మైదానం.
   - జర్మనీ, పోలాండ్, బెలారస్, ఉక్రెయిన్, రష్యా దేశాలలో ఈ మైదానం ఉంది.
3. **దక్షిణ పర్వతాలు :** ఐరోపా దక్షిణ భాగం మొత్తం ఎత్తైన ఆల్ప్స్ పర్వతాలు కలవు. ఇవి నవీన ముడత పర్వతాలు .

### ముఖ్యమైన పర్వతాలు

1. పైరీనాస్ పర్వతాలు- ఫ్రాన్స్‌కు, స్పెయిన్‌కు మధ్య సరిహద్దుగా ఉన్నాయి
2. అపెన్నైన్ పర్వతాలు-ఇటలీ
3. డైనారిక్ ఆల్ప్స్- యుగోస్లేవియా (బాల్కన్ ద్వీపకల్పం)
4. కాకసస్ పర్వతాలు- రష్యాలో ఉన్నాయి. ఇవి నల్ల సముద్రానికి, కాస్పియన్ సముద్రానికి మధ్య వారధిగా ఉంటాయి.
5. యూరల్ పర్వతాలు : రష్యాలోని ప్రాచీన ముడత పర్వతాలు
6. స్కాండినేవియన్ పర్వతాలు- నార్వే
7. పెన్నైన్ పర్వతాలు – ఇంగ్లండ్
8. ఆల్ప్స్ పర్వతాలు – ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, ఇటలీలో
9. బ్లాక్ ఫారెస్ట్ పర్వతాలు - జర్మనీలోని ఖండపర్వతాలు
10. వాస్‌జెస్ పర్వతాలు – ఫ్రాన్స్‌లోని ఖండ పర్వతాలు

**ద్వీప కల్పాలు :**

1. ఐబీరియన్ ద్వీపకల్పం – పోర్చ్‌గల్, స్పెయిన్ దేశాలు
   - ఇది మధ్యధరా, అట్లాంటిక్ మహాసముద్రాల మధ్య ఉంది
2. స్కాండినేవియా ద్వీపకల్పం-నార్వే స్వీడన్
   - ఇది బాల్టిక్ సముద్రం, ఉత్తర సముద్రం, నార్వేజియన్ సముద్రాల మధ్య కలదు.
3. కోల ద్వీపకల్పం- ఆర్కిటిక్ సముద్రతీరాన రష్యాలో ఉంది.
   - ఇది వైట్ సముద్రం, బేరెంట్స్ సముద్రం మధ్య కలదు.
4. బాల్కన్ ద్వీపకల్పం- యుగోస్లేవియా
   - ఇది ఏజియన్, అయోనియన్, అడ్రియాటిక్ సముద్రాల మధ్య ఉంది.
5. ఇటాలియన్ ద్వీపకల్పం-ఇటలీలో
   - ఇది టైర్హేనియన్, అయోనియన్, అడ్రియాటిక్ సముద్రాల మధ్య కలదు.
6. జూట్ ల్యాండ్ ద్వీపకల్పం- డెన్మార్క్ దేశం ఉన్న భాగం. ఇది బాల్టిక్, ఉత్తర సముద్రాలను కలుపుతుంది
   - దీన్ని కింబ్రిక్ ద్వీపకల్పం అంటారు.

**ద్వీపాలు**

1. బ్రిటిష్ ద్వీపాలు 2. ఐస్‌ల్యాండ్ 3. ఫారోద్వీపాలు
4. మధ్యధరా సముద్రంలో- కోర్సికా, సార్డినాయా, సిసిరి, క్రీట్, మజోర్కా ద్వీపాలు
   - ఐరోపాలోని ఎత్తైన శిఖరం ఎల్‌బ్రస్ శిఖరం (5642 మీటర్లు). కాకసస్ పర్వతాలలో ఉంది. ఇది రష్యా దేశంలో ఉంది.
   - రష్యా మినహాయిస్తే ఎత్తైన శిఖరం మౌంట్ బ్లాంక్ (4809 మీటర్లు) .' మౌంట్ బ్లాంక్ అనగా తెల్ల శిఖరం అని అర్థం. ఇది ఆల్ప్స్ పర్వతాలలో, పశ్చిమ ఐరోపాలో ఎత్తైన శిఖరం. ఇది ఇటలీ, ఫ్రాన్సు దేశాల మధ్య కలదు.

**ఐరోపా నదులు :**

1. యురల్ నది- యూరప్‌ను, ఆసియాను వేరు చేస్తుంది
   - కాస్పియన్ సముద్రంలో కలుస్తుంది
2. ఓల్గానది – కాస్పియన్ సముద్రంలో కలుస్తుంది
   - యూరప్‌లో పొడవైన నది ( 3,692 కి.మీ)
3. డాన్ నది – నల్ల సముద్రంలో కలుస్తుంది
4. నైపర్ నది – నల్ల సముద్రంలో కలుస్తుంది
5. విష్టులానది – బాల్టిక్ సముద్రంలో కలుస్తుంది
6. ఓడర్ నది – బాల్టిక్ సముద్రంలో కలుస్తుంది
7. ఎల్బ్‌నది- ఉత్తర సముద్రంలో కలుస్తుంది
8. రైన్ నది- ఉత్తర సముద్రంలో కలుస్తుంది.
   - ఇది వాస్‌జెస్, బ్లాక్‌ఫారెస్ట్ పర్వతాల మధ్యలో గల పగులు లోయ గుండా ప్రవహిస్తుంది .
9. సీన్ నది – అట్లాంటిక్ మహాసముద్రంలోకి వెళుతుంది.
   - పారిస్ పట్టణం దీని ఒడ్డున కలదు
   - ఈ నది ఇంగ్లిష్ చానల్‌లోకి ప్రవేశిస్తుంది
10. లొయిర్ నది- అట్లాంటిక్ మహాసముద్రంలోకి ప్రవేశిస్తుంది
11. గరోన్ నది- అట్లాంటిక్ మహాసముద్రంలోకి ప్రవేశిస్తుంది
12. పో నది – అడ్రియాటిక్ సముద్రంలోకి ప్రవేశిస్తుంది
    - వెనిస్ నగరం దీని ఒడ్డున కలదు
13. డాన్యుబ్ నది- నల్ల సముద్రంలోకి ప్రవేశిస్తుంది.-దీన్ని అంతర్జాతీయ నది అంటారు.
14. రోన్ నది – మధ్యధరా సముద్రంలోకి ప్రవేశిస్తుంది.
    - ఐరోపాలోని నదులు అన్ని జీవనదులు అందువల్ల ఇక్కడ నదుల ద్వారా రవాణా భాగా అభివృద్ధి చెందింది.
    - ఓల్గా, డాన్, నైపర్ నదులు శీతాకాలంలో కరిసిన మంచు వేసవిలో కరిగి నదుల రూపంలో ప్రవహించడం వల్ల ఏర్పడింది.

### ఐరోపాలోని శీతోష్ణస్థితి.. విభజన

1. **మధ్యధరా శీతోష్ణస్థితి :** శీతాకాలంలో వర్షం పడటం ఈ శీతోష్ణస్థితి లక్షణం. ఇక్కడ వేసవిలో వర్షాభావాన్ని కలిగి ఉంటాయి.
   - ఇవి సహజంగా ఎడారి పక్కన, సముద్రతీర ప్రాంతాన్ని కలిగి ఉంటాయి.
   - పశ్చిమ పవనాల వల్ల వర్షాన్ని పొందుతాయి. ఆహ్లాదకరమైన శీతోష్ణస్థితిని కలిగి ఉంటుంది. పండ్ల తోటలకు ( Orchards) అనువైనది .
2. **పశ్చిమ ఐరోపా శీతోష్ణస్థితి :** ఇక్కడ సంవత్సరం మొత్తం చినుకులు పడటం దీని ప్రత్యేక లక్షణం.

**కారణం**

ఎ. పశ్చిమ పవన ప్రవాహం
బి. అట్లాంటిక్ మహాసముద్రం
సి. పశ్చిమ పవనాలు

- పోర్చుగల్ నుంచి నార్వే వరకు గల పశ్చిమ తీరప్రాంతాలు సంవత్సరం పొడవునా వర్షాన్ని పొందుతున్నాయి.

3. **టైగా శీతోష్ణస్థితి :** దీనిని ఉత్తర ఐరోపా శీతోష్ణస్థితి అంటారు. ఉత్తర ప్రాంతం ఆర్కిటిక్ వలయానికి దగ్గరగా ఉండడం వల్ల తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయి.
   - అక్కడక్కడా గల పర్వత ప్రాంతాలలో టండ్రా శీతోష్ణస్థితి కూడా ఉంటుంది .
4. **తూర్పు ఐరోపా శీతోష్ణస్థితి :** దీన్ని ఖండాంతర్గత శీతోష్ణస్థితి అని అంటారు. సముద్రానికి దూరంగా ఉండటం వల్ల ఉష్ణోగ్రత వ్యత్యాసాలు గరిష్ఠంగా ఉంటాయి. ఇక్కడ సంవత్సరాంతం వర్షపాతం నమోదవుతుంది .

**ముఖ్యాంశాలు :** ప్రపంచంలోని అతిపెద్ద ద్వీపం గ్రీన్‌ల్యాండ్ ఆధీనంలో ఉంది

- డెన్మార్క్ రాజధాని కొపెన్ హగెన్‌ను బాల్టిక్ సముద్రపు తాళం చెవి అంటారు .
- హిమనీనద క్రమక్షయం వల్ల వేలాదిగా ఏర్పడిన సరస్సులు ఫిన్లాండ్ దేశంలో కలవు. అందుకే దాన్ని ''వేయి సరస్సుల దేశం'' అంటారు.
- ఫిన్లాండ్ రాజధాని హెల్సింకిని ఉత్తరాన గల '' శ్వేత నగరం'' అంటారు.
- స్వీడన్ రాజధాని స్టాక్ హోంను '' సముద్రం మీద గల అందం' అంటారు
- రోమ్ నగరం టైబర్ నది ఒడ్డున ఉంది
- ఇటలీలోని మిలన్ నగరాన్ని '' మాంచెస్టర్ ఆఫ్ ఇటలీ '' అని అంటారు
- స్విట్జర్లాండ్ పర్వతాంతర దేశం
- రోమ్‌ను శాశ్వత నగరం, సప్త పర్వతాల నగరం అంటారు
- నార్వే, స్వీడన్ దేశాలను అర్ధరాత్రి ''సూర్యుడు ఉదయించే దేశాలు '' అంటారు.

### టైగా మండలం

- ఉప ఆర్కిటిక్ ప్రాంతాలు అని కూడా దీన్ని పిలుస్తారు. ఇది ఉత్తరార్ధగోళంలో మాత్రమే 60 డిగ్రీల నుంచి 70 డిగ్రీల అక్షాంశాల మధ్యగల ప్రాంతం.
- దీనికి ఉత్తర సరిహద్దుగా టండ్రా మండలం, దక్షిణ సరిహద్దుగా సముద్ర ప్రభావిత పశ్చిమ తీర మండలం, స్టెప్పీలు, లారెన్షియా మండలం ఉన్నాయి.
- ఈ మండలంలో రెండు ప్రధాన ప్రాంతాలు ఉన్నాయి

1. **ఉత్తర అమెరికా ప్రాంతం :** అలాస్కా, కెనడా ఉత్తర ప్రాంతాల మీదుగా ఆగ్నేయంగా అట్లాంటిక్‌లోని న్యూఫౌండ్ వరకు ఉంది.
2. **యూరేషియా ప్రాంతం :** ఇది స్కాండినేవియా మెట్ట ప్రాంతాల నుంచి స్వీడన్, ఫిన్‌లాండ్, రష్యా మీదుగా తూర్పున పసిఫిక్ వరకు ఉంది. రష్యాలో సైబీరియాలో ఎక్కువగా ఉంది .

**శీతోష్ణస్థితి :** ప్రపంచంలో కెల్లా అత్యధిక సంవత్సరిక ఉష్ణోగ్రత వ్యత్యాసాలు నమోదు అవుతాయి .

- శీతల ధ్రువంగా పిలువబడే సైబీరియాలోని వెర్కోయాన్స్ ప్రాంతంలో మైనస్ 68 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. అంటార్కిటికాను మినహాయిస్తే ఇది ప్రపంచంలో అత్యల్ప ఉష్ణోగ్రత . ఈ అల్ప ఉష్ణోగ్రత వల్ల ఇక్కడ నదులు, సరస్సులు, సముద్రాలు సైతం గడ్డకట్టి పోతాయి .
- సమశీతోష్ణ మండల చక్రపాతాల వల్ల 25 నుంచి వర్షం నమోదవుతుంది .

**వృక్షాలు :** ఈ ప్రాంతంలో శృంగాకారపు అడవులు ఉంటాయి వీటినే రష్యా భాషలో టైగాలు అంటారు.

- శృంగాకారంలో ఉండి, మెలితిరిగిన సూదుల లాంటి ఆకులు, మెత్తని కలప నిచ్చే అడవులు ఇవి.
- ఇవి శృంగాకారంలో ఉండటానికి కారణం హిమపాతం నుంచి రక్షించుకోవడం కోసం
- కాగితం పరిశ్రమకు అత్యంత ఉపయోగకర కర్రగుజ్జు ఉత్పత్తికి ప్రసిద్ధి.
- స్ప్రూస్, లార్చ్, ఫిర్, పైన్, ఆల్డర్, విల్లోస్ వంటి వృక్షాలు పెరుగుతాయి.

**జంతువులు :**

- ధ్రువపు ఎలుగుబంటి, ధ్రువపు జింక, మూస్, ఎల్క్, బీవర్ వంటివి.
- ఉన్నిని (Fur) ఉత్పత్తి చేసే జంతువులు ఉంటాయి. ఎర్మిన్ అనే జంతువు తన చర్మాన్ని కప్పి ఉంచే ఉన్నిని, అదేవిధంగా ఊసరవెల్లిలాగా రుతువును బట్టి రంగు మార్చుకుంటుంది .

**ఆర్థిక ప్రగతి:** లంబరింగ్ ఇక్కడ ప్రధాన వృత్తి. అంటే అటవీ వృక్షాలను నరికి తరలించడం.

- ప్రపంచంలోనే కాగితం పరిశ్రమకు ఇవి ప్రసిద్ధ ప్రాంతాలు. మెత్తని కలపనిచ్చే శృంగారపు అడవుల వల్ల నాణ్యమైన కాగితం తయారవుతుంది.
- ప్రపంచంలోనే అత్యత నాణ్యమైన ఇనుప ఖనిజ నిక్షేపాలు స్వీడన్‌లో దొరుకుతున్నాయి.
- ప్రపంచంలో కెనడా దేశం కర్రగుజ్జును అత్యధికంగా ఉత్పత్తి చేస్తుంది.
- ఇక్కడ లీనా నది సగటున సంవత్సరంలో 210 రోజులు ఘనీభవించి ఉంటుంది.

**టండ్రా మండలం**

- టండ్రా మండలం, లేదా ఖాళీగా ఉండే ఈ ప్రాంతాలు శీతల ఎడారులు. ఇవి ధ్రువాలను నిరంతరం కప్పి ఉంచే మంచుపొరతో సరిహద్దుల్లో ఏర్పడ్డాయి .

**ఉనికి :** 70 డిగ్రీల ఉత్తర అక్షాంశం నుంచి 80 డిగ్రీల దక్షణ అక్షాంశాల మధ్యల్లో దాదాపుగా ఆర్కిటిక్ వలయానికి ధ్రువ హిమాచ్ఛాదిత ప్రాంతానికి మధ్యలో ఉంటుంది.

- సైబీరియా ఉత్తర అంచు ప్రాంతం, అలాస్కా నుంచి న్యూపోలాండ్ వరకు గల కెనడా ఉత్తర ప్రాంతం, గ్రీన్‌లాండ్ ద్వీపతీర ప్రాంతాలు ఈ మండలంలో ఉంటాయి.

**శీతోష్ణస్థితి :** నవంబర్, డిసెంబర్, జనవరిలో సూర్యుడు కనిపించడు. కటిక చీకటి ఏర్పడకుండా 'అరోరా బోరియాలిస్ ' అనే ధ్రువపు వెలుగులు ఏర్పడతాయి .

- డిసెంబర్, జనవరిలో మైనస్ 34 డిగ్రీల నుంచి మైనస్ 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు అవుతుంది.
- మే, జూన్, జూలై నెలలో సూర్యుడు ప్రకాశిస్తూనే ఉంటాడు. ఏటవాలు కిరణాలు కాబట్టి మరీ ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కావు .

జీ గిరిధర్
సివిల్స్ ఫ్యాకల్టీ
ఏకేఎస్ ఐఏఎస్ ఇన్‌స్టిట్యూట్
అశోక్‌నగర్, హైదరాబాద్
9966330068

